టూరిస్ట్ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదు

- ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి
- బలిగేరలో ఇంటింటికీ కృష్ణన్న పలకరింపు యాత్ర

కృష్ణమోహన్‌రెడ్డికి ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న సాకేత్‌రెడ్డి

గట్టు, నవంబర్ 8 : టూరిస్ట్ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే బండ్ల తనయుడు బండ్ల సాకేత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇంటింటికీ కృష్ణన్న పలకరింపు కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని బలిగేరలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచ్ బాసు హనుమంతు తదితరులు సాకేత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆయన దిగంబర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ ప్రజల ముఖం చూడని కాంగ్రెస్ నాయకులు ఓట్ల పండుగప్పుడు మాత్రమే ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఇలాంటి నాయకులను ప్రజలు తిప్పిపంపాలన్నారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి, సంక్షేమం తెలంగాణలో జరిగిందని దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని హామీలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గతంలో ఏలిన ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు చేసిందేమీలేదనే విషయాన్ని ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రూపవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఇమాం సాబ్, మాజీ సర్పంచ్ మోహన్‌గౌడ్, నాయకులు అంగడి బస్వరాజు, రామకృష్ణ, పుల్లారెడ్డి, విజయ్, పాల్గొన్నారు.

మల్దకల్ : తాటికుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తాటికుంటలో ముమ్మర ప్రచారం

మల్దకల్, నవంబర్ 8 : మండలంలోని తాటికుంట గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. అధిక మెజార్టీతో ప్రజలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీను, మధు, రమేశ్, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

గట్టు, నవంబర్ 8 : గట్టు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు ఉల్లంఘన కాకుండా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మేకల సుమతి, ఎంపీవో మహేశ్, ఎంఈవో కొండారెడ్డితోపాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఎంఈవో కొండారెడ్డి మాట్లాడుతూ మండలంలోని పలు పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సీహెచ్‌వో హుస్సేన్ మాట్లాడుతూ గట్టులో సబ్‌సెంటర్ భవనం నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని కోరారు. గట్టు దవాఖానను 30 పడకలకు మారిస్తే గర్భిణులతోపాటు రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చని చెప్పారు. ఆలూరు, తప్పెట్లమొర్సు తదితర గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండాలని విద్యుత్‌శాఖ ఏఈ చిన్నయ్యకు ఎంపీపీ సూచించారు.

సత్యప్రమోద తీర్థుల పాదుకల పూజ

మల్దకల్, నవంబర్ 8 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూవ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శేషదాస నిలయంలో బుధవారం ఉత్తరాదిమఠం పీఠాధిపతులు సత్యాత్మతీర్థుల గురువులైన సత్యప్రమోద తీర్థుల పాదుకలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పాదుకలకు శేషదాస వంశస్థులైన దీరేంద్రదాస్ దంపతుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అలాగే పలు ఇండ్లలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రమోదాచారి, మధుసూదనాచారి, రమేశ్‌చారి, ముకుందరావు పాల్గొన్నారు.

పశువులకు పీపీఆర్ టీకాలు వేయించాలి

- జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి వెంకటేశ్వర్లు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 8 : పశువులకు వ్యాధినిరోధక పీపీఆర్ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్, శాసనూలు, గామాల్లో నిర్వహించిన గొర్రెలు, మేకలు, పశువులకు వ్యాధినిరోధక పీపీఆర్ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 30తేదీ నుంచి గొర్రెలు, మేకలు, పశువులకు పీపీఆర్ టీకాల కార్యక్రమం ప్రారంభించారని, ఈ నెల20వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మండలంలోని గొర్రెలకాపరులు గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేయించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

ఉండవెల్లిలో మోస్తరు వర్షం

ఉండవెల్లి, నవంబర్ 8 : మండలంలోని అలంపూర్ చౌరస్తాలో సాయత్రం ఆరు గంటల నుంచి 7గంటల వరకు వర్షం కురిసింది. గత రెండు నెలలుగా వర్షం లేక పంటలు ఎండిపోతుండటం, ఆర్డీఎస్‌కు సాగునీరు రాకపోవడంతో బుధవారం కురిసిన వర్షం కొంత ఊరటనిచ్చింది.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన రాష్ట్రపరిశీలకులు

అమరవాయి గ్రామంలో పర్యటిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

మానవ పాడు, నవంబర్ 8 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకుల సెల్ తనిఖీ నిర్వహించింది. బుధవారం కమిటీ సభ్యులు డాక్టర్‌లు జ్యోస్న, అనిల్‌లు మండలకేంద్రం సబ్‌సెంటర్‌ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అన్నిర కాల వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయా, పిల్లలకు క్రమం తప్పకుండా వేస్తున్నారా, ఏ విదంగా వేస్తున్నారని ఏఎన్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ భద్రపరిచే గదిని పరిశీలించారు. అనంతరం అమరవాయి గ్రామంలోని సబ్‌సెంటర్‌ను పరిశీలించి గ్రామంలో ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్‌లు వేస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారివెంట తిరుమలరావు, ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు తదితరులు ఉన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

మద్యం పట్టుబడిన నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

గద్వాల అర్బన్/ధరూర్, నవంబర్ 8 : అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి వద్ద నుంచి మద్యం స్వాధీనం చేసుకుని, వ్యక్తి, బైకుపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో గోపాల్ తెలిపారు. బుధవారం సాయంత్రం అయిజ మండలంలోని కొత్తపల్లి చౌరస్తాలో బృందంతో కలిసి రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా లక్ష్మీరెడ్డి కొత్తపల్లి నుంచి బైక్‌పై 8.64 లీటర్లు మద్యం పట్టుబడ్డాయి. బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ రూ.10 వేలు వుంటుందని తెలిపారు. అదేవిధంగా ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు శివారులో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా ర్యాలంపాడు గ్రామానికి చెందిన రాముడు సవారన్న అక్రమంగా తరలిస్తున్న 26 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. వాటి విలువ రూ.6వేలు ఉంటుందన్నారు.

జూరాలకు కొనసాగుతున్న స్వల్పవరద

- ఇన్‌ఫ్లో 2వేల క్యూసెక్కులు
- అవుట్‌ఫ్లో 2,284 క్యూసెక్కులు

ధరూరు, నవంబర్ 8 : జూరాల ప్రాజెక్టుకు యథావిధిగా స్వల్ప వరద కొనసాగుతున్నది. ఎగువ నుంచి ప్రాజెక్టుకు 2వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. కోయిల్‌సాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 1,140 క్యూసెక్కులు, కుడికాల్వకు 731 క్యూసెక్కులు, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ నుంచి అవుట్‌ఫ్లో 2,284 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 6.371 టీఎం సీలకు గానూ ప్రస్తుతం 2.664 టీఎంసీల నీటిమట్టం ప్రాజెక్టులో నిల్వవుంది.

సాధించాలన్న తపన ఉన్నప్పుడే రాణిస్తారు

వేడుకలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

గద్వాల టౌన్, నవంబర్ 8 : సాధించాలన్న తపన ఉన్నప్పుడే ఏ రంగంలో నైనా రాణిస్తారని ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏంఎ తీడీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగత వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా ప్రతివిద్యార్థి కృషి చేయాలన్నారు. చదువుతో పాటు సమాజపై అవగాహన ఉండాలన్నారు. ప్రతివిద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు పోవాలని సూచించారు. ఉత్తమ విద్యార్థులకు రాణించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, అధ్యాపకులు మంజులత, కృష్ణమూర్తి, వెంకటేశ్వరమ్మ, నాగేంద్ర బాబు, హరినా గభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై విస్తృత ప్రచారం

అలంపూర్, నవంబర్ 9 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిఓటరు వారి ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎంపీడీవో గోవింద రాజు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, బూత్ లెవల్ అవేర్‌నెస్ గ్రూపులకు అవగాహన కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులకు వీల్ చైర్లు, గ్రామాల్లో మహిళలకు నూతన ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని ఎంపీడీవో, ఏపీవో, ఏపీఎంలు కూడా కమిటీ పని విధానాలను పర్యవేక్షిస్తారన్నారు. వీటితో పాటు గ్రామాల్లో ర్యాలీలు, ముగ్గుల పోటీలు, ఇతర కార్యక్రమాల ద్వార ఓటు ప్రాధాన్యతను తెలియ చేసి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. సి-విజిల్ మొబైల్ యాప్ ప్రతిగ్రామ పంచాయతీలో, ముఖ్యకూడళ్లలో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ కోసం ఏదైనా ఫిర్యాదు కోసం 1950 టోల్‌ఫ్రీ నెంబర్ నుంచి తెలుసుకోవచ్చన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F పర్సన్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా పర్సన్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794